


బొంతపల్లి పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం..భారీగా ఆస్తినష్టం..!


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd





ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం : ఎమ్మెల్యే జగదీష్


Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 148 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 26 మే 2024




# హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బ తినొద్దు..

- నాళాల పూడికతీతలో నిర్లక్ష్యం వహించొద్దు
- విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని అధికారులకు సూచన
- అధికారులకు తేల్చి చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ మహా నగర పరిధిలోని వివిధ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రేవంత్ రెడ్డి తొలిసారి శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తు నిర్వహణ వ్యవస్థ కేవలం వర్షాకాలంలో మాత్రమే కాకుండా 365 రోజులు పనిచేసేలా రూపొందించాలని చెప్పారు.ఒక్కో విభాగం నుంచి ఒక్కో అధికారి బాధ్యత వహించేలా వ్యవస్థ ఉండాలని, జూన్ నాలుగో తేదీ లోపు పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.నాళాల పూడికతీతలో నిర్లక్ష్యం వహించవద్దని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాళాల నుంచి పూడిక తీసిన చెత్తను సమీప ప్రాంతాలకు తరలించాలన్నారు. క్వారీ ఏరియాలను గుర్తించి ఆ ప్రాంతాలకు చెత్తను తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు.ఓపెన్ సెల్లార్ గుంతల వద్ద ముందు జాగ్రత్త చర్యలు

వివరాలు 2లో



## వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి పంపిస్తున్నారు..

**- కాంగ్రెస్ నాయకులపై బండి సంజయ్ ఫైర్**

**నల్గొండ జిల్లా,మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విరుచుకుపడ్డారు. రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ నేతలు కుమ్మక్కయారని అన్నారు. వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి పంపుతున్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పౌరసరఫరాల శాఖలో అతిపెద్ద కుంభకోణం జరిగిందని అన్నారు.రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కయ్యారని బండి సంజయ్ అన్నారు.ఉత్తమ్ కుమార్ రెడ్డిపై

వివరాలు 2లో



- నోటిఫికేషన్ నుంచి రిజల్ట్ వరకు వివరాలు ఇచ్చిన కెటిఆర్
- మొత్తం ఉద్యోగ భర్తీ సమాచారం ఇచ్చిన కేటీఆర్
- నియమాక పత్రాలు ఇచ్చి.. ఆ ఘనత కొట్టేస్తున్న రేవంత్
- ఇదిగో లెక్కల వాస్తవాలు.. వివరించిన మాజీ మంత్రి
- అధికారంలోకి వచ్చి ఆరు నెలలైంది..
- రెండు లక్షలు ఉద్యోగాలు భర్తీ ఎప్పుడు..
- మంత్రి కోమటిరెడ్డి ఓ జోకర్
- కీలక వ్యాఖ్యలు చేసిన కేటీఆర్

# ఆ 32 వేల ఉద్యోగాలు ఇచ్చింది మేమే...

**హైదరాబాద్, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక 32 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఆ 32 వేల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన వివరాలను కేటీఆర్ బట్టబయలు చేశారు. ఈ ఉద్యోగాలకు రేవంత్ కేవలం నియామక పత్రాలు మాత్రమే అందజేసినట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. 32,517 ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆరేనని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తాము అధికారంలోకి 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ రెడ్డి, మంత్రులు ఊదరగొడుతున్నారు.

వివరాలు 2లో



# తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ చీఫ్‌గా సీతక్క...

**హైదరాబాద్, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రీసెంట్ గా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించి అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే. సీఎం గా రేవంత్ తన మార్క్ కనపరుస్తూ వస్తున్నాడు. మొన్నటి వరకు లోక్ సభ ఎన్నికలతో బిజీ గా ఉన్న రేవంత్..ఇక ఇప్పుడు పాలన ఫై పూర్తి దృష్టి పెట్టారు. ఈ క్రమంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.రేవంత్ సీఎం అయిన తరువాత పీసీసీ చీఫ్ గా మరొకరికి అవకాశం ఇవ్వాలనే ప్రతిపాదన పైన చర్చ జరిగింది. అయితే, పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యే వరకూ పీసీసీ చీఫ్ పదవిలోనూ కొనసాగాలని పార్టీ నాయకత్వం రేవంత్ కు నిర్దేశించింది. ఇప్పుడు ఎన్నికలు పూర్తి కావటంతో నూతన పీసీసీ చీఫ్ పదవి ఎంపిక పైన కసరత్తు మొదలైంది. రేవంత్ ను సీఎంగా చేసే సమయంలో భట్టికి డిప్యూటీ సీఎం తో పాటుగా పీసీసీ చీఫ్ పదవి పైన హామీ లభించినట్లు ప్రచారం జరిగింది. కానీ, ఇప్పుడు రేవంత్ కేబినెట్ మొత్తం కలిసి కట్టుగా పని చేస్తోంది.

వివరాలు 2లో


## సిటీలో డీలక్స్ సర్వీస్ బస్సులు వచ్చేస్తున్నాయి..




- జులై నుంచి 125 కొత్త బస్సులు
- టిక్కెట్స్ హోల్డర్స్ మాత్రమే ప్రవేశం
- ఉచిత మహాలక్ష్మీలకు నో ఎంట్రీ
- సీజన్ పాస్ లో అనుమతి నిల్
- పెయిడ్ సర్వీస్ పేరుతో డీలక్స్ బస్సులు
- సాధారణ బస్సులలో రద్దీ తగ్గించేందుకు టిఎస్ ఆర్టీసీ నిర్ణయం ..

వివరాలు 2లో

## ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం.. ఎల్లుండే పోలింగ్




## జూపల్లివి హత్యా రాజకీయాలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



## బొంతపల్లి పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం..భారీగా ఆస్తినష్టం..!



**గుమ్మడిదల, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామికవాడలో శనివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. స్క్రాప్ గోదాంలో అకస్మాత్తుగా అగ్గి మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఇదే గోదాంలో కెమికల్ డ్రమ్ములు భారీగా నిల్వ ఉండదంతో వాటికి నిప్పు అంటుకున్నది. ఫలితంగా భారీగా మంటలు ఎగసి పడుతున్నాయి. ప్రమాద స్థలానికి సమీపంలో రసాయన పరిశ్రమలు ఉండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అగ్ని మాపక దళ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని రెండుఫైరింజన్లతోమంటలు ఆర్పి వేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

## హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బ తినొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని అధికా రులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాటికి బారికేడింగ్ ఉండేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. గతంలో జరిగిన సంఘ టనలు ఆధారంగా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకో వాలన్నారు. వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో శాశ్వత పరి ష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. కంటో న్మెంట్ ఏరియాలో నాళాల సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక నాళాల వద్ద అవసరమైతే ప్రతీ రోజు క్లీనింగ్ చేపట్టాలని వెల్లడించారు.హైదరాబాద్ నగర పరిధిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంత రాయం కలగకుండా చూడాలన్నారు. పవర్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ ప్రతిష్ఠ దెబ్బతినేలా వ్యవహరిస్తే సహించేది లేదని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. పనిచేసే వారిని ప్రోత్సహించి, వారికి ఉన్నత స్థానం కల్పిస్తాం అని అన్నారు.

## వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి పంపిస్తున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

తనకు నమ్మకం ఉందని.. కానీ ఆయన కత్తి తీయడం లేదన్నారు. రైస్ మిల్లర్ల నుంచి ఏ నాయకుడికి ఎంత ముట్టిందో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ శాఖలో జరిగిన అక్రమాలు, అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని అన్నారు. పౌరసరఫరాల శాఖ నష్టాల్లో ఎందుకు ఉందో చెప్పాలని ప్రశ్నించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు బీజేపీ చేయదని బండి సంజయ్ తెలిపారు. ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశాన్ని కాంగ్రెస్ నేతలు ఇంకొకరికి ఇవ్వరని ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ నేతలు రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండదని విమర్శించారు.

## తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ చీఫ్‌గా సీతక్క...

(మొదటి పేజీ తరువాయి)

పీసీసీ పదవి కోసం సీనియర్ నేతలు జగ్గారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, మధుయాష్కీలు పీసీసీ కోసం ప్రయత్నిస్తున్నారు. కానీ, అనూహ్యంగా రేవంత్ ఛాయిస్ గా మంత్రి సీతక్క పేరు తెర మీదకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గిరిజన మహిళకు పీసీసీ పగ్గాలు అప్పగించటం ద్వారా సానుకూలత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పీసీసీ పదవి కోసం పోటీ పడుతున్న నేతలు సైతం సీతక్కను ఎంపిక చేస్తూ సహకారం అందిస్తారని భావిస్తున్నారు. సీతక్క పైన పార్టీలో అందరికి సదభిప్రాయం ఉంది. పార్టీ కోసం కష్టపడి పని చేస్తారనే నమ్మకంతో పాటుగా రేవంత్ కు నమ్మినబంటుగా పేరుంది ఆమెకే మొగ్గు చూపిస్తున్నట్లు వినికిడి. మరి పీసీసీ పదవి ఇస్తే.. మంత్రిగా కొనసాగిస్తారా..?లేక తొలగిస్తారా..? అనేది చూడాలి.

## నాగరాజుపై దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి : హరీశ్‌రావు

**హైదరాబాద్, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హత్యా రాజకీయాలు, బెదిరింపులు నిత్యకృత్యం అయ్యాయి. ప్రశ్నించే గొంతుకలైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ బెదిరింపులతో నిలువరిం చలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ గజవాడ నాగరాజుపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పోచమ్మల గణేష్ అనే వ్యక్తి పెట్రోల్ పోసి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి కారకులైన వ్యక్తిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత కక్షలకు తావులేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడటం ఆటవిక చర్యగా ఆక్షేపించారు. కాగా, బీఆర్ఎస్ నాయకులు నాగరాజుపై దాడి జరిగిన వెంటనే స్పందించి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# ఆ 32 వేల ఉద్యోగాలు ఇచ్చింది మేమే...

(మొదటి పేజీ తరువాయి)

మీరు 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన మాట వాస్తవం అయితే ఏ తేదీన నోటిఫికేసన్ ఇచ్చారు. రాతపరీక్ష ఎప్పుడు నిర్వహించారు. ఫలితాలు ఎప్పుడు ఇచ్చారో తెలంగాణ నిరుద్యోగులకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. కానీ వారు చెప్పరు. ఉద్యోగాల భర్తీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇష్టమొచ్చినట్టు అబద్దాలు చెబుతున్నారు. 32 వేల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

### గురుకుల టీచర్ల భర్తీకి 2023లోనే నోటిఫికేషన్..

గురుకులాల్లో 9,210 టీజీటీ, పీజీటీ పోస్టుల భర్తీకి ఏప్రిల్ 2023లో నోటిఫికేషన్ ఇచ్చారు. ఆగస్టు 2023లో రాతపరీక్షలు నిర్వహించారు. ఫలితాలు మాత్రం ఫిబ్రవరి 2024లో విడుదలయ్యాయి. ఈ పోస్టుల భర్తీని కూడా తన ఖాతాలో వేసుకోవడం రేవంత్ రెడ్డి రాజకీయ దివాలాకోరు తనానికి నిదర్శనం అని చెప్పొచ్చు.పోలీసు శాఖలో 17,516 ఉద్యోగాలకు ఏప్రిల్ 2022లో నోటిఫికేషన్ ఇచ్చాం. జూన్ 2023లో రాత పరీక్షలు నిర్వహించాం. అక్టోబర్ 4, 2023లో ఫలితాలు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో భర్తీ ప్రక్రియ ఆగిపోయింది. పోలీసు ఉద్యోగాల భర్తీ కేసీఆర్ హయాంలోనే జరిగింది. రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చి బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. 5,204 స్టాఫ్ నర్సు ఉద్యోగాల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ జారీ చేసి, ఆగస్టు 2, 2023న రాతపరీక్ష నిర్వహించాం. డిసెంబర్ 23, 2023న ఫలితాలు ప్రకటించాం. ఇవి కూడా తానే ఇచ్చినట్టు రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారు.

### కొన్ని కారణాలతో ఆగిపోయాయి..

587 ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులకు ఏప్రిల్ 2022లో నోటిఫికేషన్ జారీ అయింది. ఏప్రిల్ 2023లో రాతపరీక్ష నిర్వహించి, ఆగస్టు 7 2023లో ఫలితాలు ప్రకటించాం. కానీ న్యాయపరమైన చిక్కుల వల్ల నియామక పత్రాలు ఇవ్వలేకపోయాం. ఈ ఉద్యోగాలకు రేవంత్ కేవలం నియామక పత్రాలు మాత్రమే ఇచ్చారు. 32 వేల ఉద్యోగాలు భర్తీ చేసింది మాత్రం కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో 1.60 లక్షల ఉద్యోగాలు పూర్తిస్థాయిలో భర్తీ చేయగా, 32 వేల ఉద్యోగాలు కొన్ని కారణాల వల్ల ఆగిపోయాయి. మొత్తం కలుపుకుంటే కేసీఆర్ భర్తీ చేసిన ఉద్యోగాలుఒకలక్షా 92 వేల పైచిలుకు ఉద్యోగాలు అని కేటీఆర్ తెలిపారు.

### మంత్రి కోమటిరెడ్డి జోకరే...

ఇదివరకు కేఏ పాల్‌పై అందరూ జోకులు వేసేవారని త్వరలో కోమటిరెడ్డిపై జోకులు వేసే పరిస్థితి వస్తుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. టిమ్స్ ఆసుపత్రిపై మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, ఒక మంత్రి హోదాలో ఉండి 'కరెంట్ పోతుంద'ని ఎలా మాట్లాడుతారని మండిపడ్డారు. ఆయన మంత్రా? లేక జోకరా? అని ఎద్దేవా చేశారు. మూరు?లే అలా మాట్లాడుతారన్నారు. కరెంట్ పోతే 14వ అంతస్తు నుంచి 27వ అంతస్తుకు ఎలా పోతారు? అని కోమటిరెడ్డి ప్రశ్నించారని మరి 14 అంతస్తులే కడితే 3వ అంతస్తులో ఉన్నప్పుడు కరెంట్ పోతే 14వ అంతస్తుకు ఎలా వెళతారు? అని కేటీఆర్ ప్రశ్నించారు. అసలు మంత్రి నోటి నుంచి కరెంట్ పోతుందనే మాట ఎందుకు వస్తుందో చెప్పాలన్నారు. తాము ఉన్నప్పుడు ఇలాంటి మాటలు రాలేదన్నారు. అంటే ఈ ప్రభుత్వాన్ని ఎంత మూరు?లు, ఎంత సన్నాసులు, ఎంత జోకర్లు నడుపుతున్నారో తెలుస్తోందన్నారు. కరెంట్ పోతే జనరేటర్ ఉండదా? అని చురక అంటించారు.

## సిటీలో డీలక్స్ సర్వీస్ బస్సులు వచ్చేస్తున్నాయి..

**- జులై నుంచి 125 కొత్త బస్సులు - టిక్కెట్స్ హెూల్డర్స్ మాత్రమే ప్రవేశం - ఉచిత మహాలక్ష్మీలకు నో ఎంట్రీ - సీజన్ పాస్ లో అనుమతి నిల్ - పెయిడ్ సర్వీస్ పేరుతో డీలక్స్ బస్సులు - సాధారణ బస్సులలో రద్దీ తగ్గించేందుకు టిఎస్ ఆర్టీసీ నిర్ణయం ..**




**హైదరాబాద్, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలో సిటీ బస్సు ప్రయాణం రూపురేఖలు మారనున్నాయి. తాజాగా 25 ఎలక్ట్రిక్ ఏసీ, 25 నాన్‌ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు నగరానికి రాగా మరో 450 ఎలక్ట్రిక్ బస్సులు జులై నాటికి రోడ్డెక్కనున్నాయి. మెరుగైన ప్రయాణాన్ని అందించేందుకు టీఎస్‌ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. సిటీలో ప్రయాణించేందుకు వీలుగా 125 డీలక్స్ బస్సులను సమకూర్చుతోంది. ఇవి జులై నుంచి అందుబాటులోకి రానున్నాయి.నగరంలోని అన్ని ప్రధాన మార్గాల్లో డీలక్స్ బస్సులు నడపనున్నారు. సిటీ, ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణాలు కొనసాగుతున్నాయి. అయితే ఈ బస్సులలో టికెట్ హెూల్డర్స్ ప్రయాణిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు.. కిటకిటలాడుతూ వస్తున్న బస్సులు ఎక్కలేక వేలాది మంది ప్రయాణీకులు వేరే రవాణ సదుపాయాల వైపు మొగ్గు చూపుతున్నారు.. దీంతో ఆ ప్రయాణీకులు సౌకర్యవంతంగా వెళ్లేందుకు వీలుగా ఈ డీలక్స్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు.. ఉచిత మహాలక్ష్ములను, పాస్ హెూల్డర్స్ ను ఈ బస్సులలోకి అనుమతించారు.. పేయిడ్ సర్వీస్ పేరుతో ఈ బస్సులను నడపనున్నారు.

## జూపల్లివి హత్యా రాజకీయాలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు హత్యా రాజకీయాలు చేస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజే జూపల్లి అనుచరులు, బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం చేశారు. గంట్రావ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకుడు, ఆర్మీ జవాన్ మల్లేష్ యాదవ్‌ను కాంగ్రెస్ నేతలు హత్య చేశారు. పానగల్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మీద డీజిల్ పోసి దాడి చేశారు. జొన్నలబొగుడ అనే గ్రామంలో సర్పంచ్ రవి నాయక్ ఇంటిపై దాడి చేశారు. సాతాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు గుజ్జుల పరమేశ్ అనే వ్యక్తి ఇంటిపై దాడి చేశారు. పరమేశ్ సోదరుడికి కానిస్టేబుల్ ఉద్యోగం వస్తే ఆ ఉద్యోగం పోవాలని ఎఫ్ఐఆర్‌లో అతని పేరు నమోదు చేయించారు. చిన్న కార్పముల అనే గ్రామంలో దళిత యువకులపై కాంగ్రెస్ వాళ్లు దాడి చేశారు. జగదీష్ రెడ్డి అనే బీఆర్ఎస్ కార్యకర్త తన భార్యతో పొలంలో ఉండగా కాంగ్రెస్ కార్యకర్తలు, జూపల్లి అనుచరులు దాడి చేశారని ఆర్ఎస్పీ గుర్తు చేశారు.కుడికిళ్ల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త మూర్తిని ఘోరంగా కొట్టారు.. దీని మీద ఇంతవరకు పోలీస్ యాక్షన్ లేదు. కుడికిళ్ల గ్రామంలో లక్ష్మణ్ రావు అనే వ్యక్తి మీద దొంగ కేసులు పెట్టి 15 రోజులు జైల్లో పెట్టారు. కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నేత రామచంద్ర యాదవ్ పొలంలోకి కాంగ్రెస్ వాళ్లు వెళ్లి కొట్టి తిరిగి రామచంద్ర యాదవ్‌పైనే తప్పుడు కేసులు పెట్టారు. బుల్డోజర్ సంస్కృతి తెలంగాణకు తెచ్చిన గొప్ప మంత్రి జూపల్లి కృష్ణారావు.. కొల్లాపూర్ పట్టణంలో ఆయనకు ఓటు వేయలేదని ఒక పాస్టర్ ఇల్లును కూలగొట్టిన నీచమైన సంస్కృతి జూపల్లి కృష్ణారావుది. సింగోటంలో బీఆర్ఎస్ నేత భరత్‌ను ఎస్ఐ నాలుగు రోజులు జైల్లో పెట్టి ఘోరంగా కొట్టాడు. చింతలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులపై 9 కేసులు పెట్టారు. పోలీసులు జూపల్లి చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## మూడు జిల్లాల్లో 48 గంటల పాటు వైన్స్ బంద్

**హైదరాబాద్,మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో మద్యం షాపులు బంద్ కానున్నాయి. ఎన్నికల నేపథ్యంలో మూడు జిల్లాల్లో 48 గంటల పాటు మద్యం విక్రయాలను నిలిపివేస్తున్నారు. ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ మూసివేయనున్నారు. ఎన్నికలు ముగిసేంత జిల్లాల్లో మద్యం దుకాణాలను బంద్ చేయనున్నారు.ఆదేశాలు జారీ అయ్యాయి.

## నేడో, రేపో ఢిల్లీకి సీఎం రేవంత్?



**హైదరాబాద్, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏఐసీసీ అగ్ర నేత సోనియాగాంధీని ఆహ్వానించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈరోజో, రేపో ఢిల్లీ వెళ్లనున్నారు. సీఎంతో పాటు కొందరు మంత్రులు కూడా హస్తినకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అలాగే రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీని కూడా ఆహ్వానించనున్నట్లు సమాచారం. ఆవిర్భావ వేడుకల్లో సోనియాను సన్మానించాలని కేబినెట్ ఇప్పటికే నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఇక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సమాయత్తమైంది. అందులోభాగంగా ఆ రోజు పలు కీలక నిర్ణయాలను ఈ సర్కార్ ప్రకటించనుందని తెలుస్తుంది. రాష్ట్ర అధికార గీతంగా జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం విడుదల చేయనుంది. అలాగే ప్రభుత్వ అధికారిక చిహ్నంతోపాటు తెలంగాణ తల్లి రూపాన్ని సైతం ఆవిష్కరించనుంది. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సైతం ఈ ప్రభుత్వం ఘనంగా సన్మానించనుంది. అందుకోసం జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది.

## ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం.. ఎల్లుండే పోలింగ్



**హైదరాబాద్, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం - వరంగల్ - నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం నేటితో ముగిసింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 27న ఉప ఎన్నికకు పోలింగ్ ప్రక్రియ జరగనుంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్ధిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు.2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్?ఎస్? పార్టీ తరఫున అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో పట్టభద్రుల ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ పోరులో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట,మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** పట్టభద్రులు తమ విలువైన ఓటుని వినియోగించుకోవాలి. మంచి అభ్యర్థిని ఎన్నుకొని చైత న్యాన్ని నిరూపించాలని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చివరి రోజున శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులను కలిసి ఓట్లను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలపై కొట్లాడే విద్యావంతుడు రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు.ఉద్యోగాలు ఇచ్చామన్న కాంగ్రెస్ మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చూపించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలిచ్చామని నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నా రని మండిపడ్డారు. 90 శాతం దొడ్డు వడ్లు పండుతుంటే సన్న వడ్లకే బోనస్ అంటున్నారని విమర్శించారు. సన్న వడ్లుకు బయట బోనస్ కంటే ఎక్కువ ధర పలుకుతుంటే ప్రభుత్వానికి ఎలా అమ్ముతారని ప్రశ్నిం చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ మాయమాటలు నమ్మారు గాని ఇప్పుడు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి..

**- వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ ప్రతినిధి, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే, మీ గొంతుకై నిలబడే తీన్మార్ మల్లన్న మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాగిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో వరంగల్, నల్గొండ, ఖమ్మం గ్రాడ్యు యేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ.. కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీలో పశ్చిమ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల కార్తీక్, విద్యార్థి యువజన సంఘాలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించడం వల్ల విద్యావంతులు, నిరుద్యోగులు, ప్రజలు పక్షాన తెలంగాణలో సబ్బండ వర్గాల





ప్రక్షాన ప్రశ్నించడాన్ని పోరాడటనికి మండలకి పంపించినట్లు అవుతుంది అని అన్నారు. ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను, అరాచకాలును ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నికార్సైన జర్నలిస్టుగా పేరొందిన తీన్మార్ మల్లన్నకు మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదవ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, డాక్టర్ వలి ఉల్లా ఖాద్రీ, కుజాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద వీరస్వామి , తీగల ప్రేమ్ కుమార్ బండి శీను సురాసి కృష్ణ యూత్ దుర్గం సారయ్య, కన్నం సునీల్, రాకేష్ కృష్ణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డి నేటర్ గుంటి స్వప్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సతీష్, మహబూబ్ పాషా,డాక్టర్ సురేష్. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు భీమ వినయ్ కుమార్, గోవింద్, శ్వేత యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ఖర్చు రోజు ప్రేమ్ కుమార్, మహమ్మద్ హరుణ్,కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడ్వైజరీ కమిటీ మీటింగ్

**- డిఎంహెచ్వో వెంకటరమణ**

**వరంగల్ ప్రతినిధి, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ కె వెంకటరమణ డిఎంహెచ్వో అధ్యక్షతలో పిసిపిఎన్డిటి జిల్లా అడ్వైజరీ కమిటీ మీటింగ్ నిర్వహి ంచడం జరిగినది.డాక్టర్ కే వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చెయ్యి కేంద్రాలను తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని స్కానింగ్ మిషన్ సంబంధించిన వివరాలను రిజిస్ట్రేషన్ లో పొందుపరచుకోవాలని తెలిపినారు.గర్భిణీ స్త్రీలకు చేసే గర్భస్థ పరీక్షలు గర్భంలో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా ఉన్నదా ఏమైనా అంగవైకల్యంగా ఉన్నదా తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని, కానీ కొందరు లింగ నిర్ధారణ చేస్తున్నారని దాని ద్వారా సమాజానికి విఘాతం కలుగుతుందని తెలిపినారు.ఎవరైనా చట్ట వ్యతిరేకంగా ఈ గర్భస్థ లింగ నిర్ధారణ చేసి ఆడ, మగ అని తెలిపిన అనవసరమైన అబార్షన్లు చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపినారు.మండల పరిషరాములు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు అందరూ సమానంగా ఉన్నప్పుడే




ప్రకృతి పరంగా అసమానతలు ఉండయని మాట్లాడుతూ వీటిని నిబద్దతతో ప్రజలు ,వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఆడ శిష్యులను రక్షించాలని, గర్భిణీతో ఉన్న స్త్రీని వారి కుటుంబానికి అవగాహన కల్పించాలని తెలిపినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమతితో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ ఆచార్య ,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరిష రాములు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,సాటిటికల్ ఆఫీసర్ విజ యలక్ష్మి ,ఎల్ డి కంప్యూటర్ నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయాలి

**- పాఠశాల విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలను అందించాలి - కలెక్టర్ సీక్తా పట్నాయక్**

**హనుమకొండ ప్రతినిధి, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం, వసంతపూర్ గ్రామాల్లో ఓరుగల్లు డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుండగా శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, తూకం వేసిన ధాన్యం తరలింపు, తదితర వివరాలతో పాటు తేమశాతం ఎంత తీస్తున్నారనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇంకా ఎంత ధాన్యాన్ని తూకాలు వేయాల్సి ఉందని కలెక్టర్ ఆడిగారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ఈ నెలాఖరు నాటికి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయా లన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందు బాటులో టార్పాలిన్ కవర్లు ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు వెంటనే తరలించే విధంగా చర్య లు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కో–ఆపరేటివ్ అధికారి విజ య భాస్కర్ రెడ్డి, స్థానిక అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠ శాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలను సకాలంలో కుట్టి అందించేందుకు బాధ్యత తీసుకున్న మహిళా సంఘాలు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు యూనిఫాంలను కుడుతున్న కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని యూనిఫాం లను కుట్టారనే వివరాలను బాధ్యత తీసుకున్న మహిళా సంఘాల నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల పున ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో స్కూల్ యూనిఫాంలను సకాలంలో అందించాలన్నారు.





# ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డినే గెలిపించండి

**- డాక్టర్ కనకం తిరుపతి**



**చిట్యాల, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** రైతు బిడ్డ,ఉన్నత విద్యావంతుడు, బిట్స్ పిల్లా నీలో ,గోల్డ్ మెడలిస్ట్, అమెరికాలో ఉన్నత ఉద్యోగాలు చేస్తూ, భారత దేశానికి తిరిగి వచ్చి, మాతృ భూమి మీద,మమకారంతో, అభిమానంతో, పేద ,బీద, బడుగు, బలహీన వర్గాల, అభివృద్ధి లక్ష్యంగా, రాజకీయాలకు వచ్చి, రాజకీయాలలో యువత పాత్ర,రాజకీయాలలో నూతన ఉరవడి సృష్టించిన యువ నాయకుడు, రాకేష్ రెడ్డి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని, బీఆర్ఎస్వి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి, డాక్టర్ కనకం తిరుపతి ఒక ప్రకటన తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఘనపూర్ మండలం పామునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ బత్తిని అశోక్ తల్లి బత్తిని రుక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకొని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి బౌతికాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డిని ఆశీర్వదించండి..

**- టీజీప రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి**

**హనుమకొండ ప్రతినిధి, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పట్ట భద్రులంతా ఐక్యంగా ఉండి, మన వరంగల్ ముద్దుబిడ్డ ,ఉన్నత విద్యావంతుడు, మేధావి, సేవా తత్వరుడు అయినా ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్ ఆదేశానుసారం గత పది రోజుల నుండి తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ మూడు టీములు రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో కరపత్రాలు పంచుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారన్నారు. రాకేష్ రెడ్డి మంచి మెజారిటీతో గెలుస్తాడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, రవీందర్ రెడ్డి, శివ, రాకేష్,విజయ్, సతీష్, ప్రేమ్ సాగర్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.







## గోషా ఆసుపత్రిలో ఉచిత భోజనాల పంపిణీ



**విశాఖపట్నం ప్రతినిధి, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో పేషంట్ల సహాయకులకు, జగదీశ్వర్ రావు , శైలజ, సాయి కీర్తన చోడవరపు, రీతు రాజ్ కదమటి, రెండు రోజుల వరుసగా గోషా హాస్పిటల్ లో ఉచితంగా భోజనాలు, మజ్జిగను పంపిణీ చేశారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ఇలా నారాయణ సేవలో పాల్గొనడం మాకు చాలా ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన వివేకానంద సంస్థ వారికి అభినందనలు తెలియజేస్తున్నామని వారు తెలియజేశారు. గోషా హాస్పిటల్ లో భోజనాలు అందించ దానికి దాతలు ముందుకు రావాలని సంస్థ అధ్యక్షులు కోరారు. జగదీశ్వరరావు ,శైలజ దంపతులు, మరియు సంస్థ అధ్యక్షులు అప్పారావు , సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## 200 మందికి రాగిజావ పంపిణీ



**విశాఖపట్నం ప్రతినిధి, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు రాగిజావను పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రతి వేసవికాలంలో రాగి జావా, మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుంది. ఈరోజు 200 మంది వరకు రాగిజావన పంపిణీ చేయడం జరిగింది. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా బాటసారులకు ఉపశమనం కొరకు పోషక విలువలతో కూడిన రాగిజావను అందజేయడం జరుగుతుంది. మొబైల్ చలివేంద్రాల ద్వారా కూడా రాగిజావను , మజ్జిగలను పంపిణీ చేస్తున్నట్లు ఇంకా 30 రోజుల వరకు ఈ రాగి జావా పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని సంస్థ నిర్వాహకులు అప్పారావు తెలియజేశారు . ఈ రాగి జావా పంపిణీకు సహకారం అందించిన వారు సంస్థ సభ్యులు డి . లక్ష్మణ్, మరియు టీ . కృష్ణ మొదలైన వారు పాల్గొన్నారు.

## బలహీనుల బలమైన గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

**కురవి, మే 25(పిసిడబ్ల్యూ న్యూస్):** బలహీనుల బలమైన గొంతుకగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గెలిపించాల్సిందిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.కురవి సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మతోన్మాద విచ్ఛిన్నర రాజకీయాలు చేస్తున్న బిజెపి కి, నియంతృత్వ విధానాలతో పాలన చేసిన బిఆర్ఎస్ అభ్యర్థులకు పట్టభద్రుల ఎన్నికలలో విద్యావంతులు తగిన బుద్ధి చెప్పి,ప్రజాపాలనతో నిర్మాణాత్మకమైన విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీని బలపరచడానికి, సిపిఐ మద్దతు ఇస్తున్న తీన్మార్ మల్లన్న గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న, పోలెపాక వెంకన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న,తురక రమేష్, బసవ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



# హోరెత్తిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రచారం

**- మొదటి ప్రాధాన్యత ఓటు తమకే ఇవ్వాలని పట్టబద్రులను కోరిన ఇరు పార్టీలు..**







**బయ్యారం, మే 25(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ, మండలంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు మండల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్న గెలిపించాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం ర్యాలీ నిర్వహించారు.ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి సమాజ సేవకోసమే పార్టీలో చేరారని,ఉన్నత విద్యావంతుడని,మన మధ్యనే ఉండే ఇలాంటి అరుదైన నాయకులు చట్టసభల్లో ప్రవేశించినట్లయితే తమ సమస్యలు చేపుకొలేని లక్షల మంది నిరుద్యోగుల గళమై గర్జిస్తాడని, ప్రశ్నించే గొంతుక వైపు పట్టభద్రులు నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. అభూత కల్పనలకు తావివ్వకుండా ఉండాలని విజ్ఞతతో తమ ఓటు వినియోగించుకోవాలని కోరారు.మాయదారి మల్లన్న మాటలు గడపదాటవని యూట్యూబ్ జర్ణలిజంతో ప్రతి ఒక్కరినీ బ్లాక్ మెయిల్ చేసి కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ఈ ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బయ్యారం టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క మల్లన్న.. మూడు వ్యతిరేక శక్తులు- విజయాన్ని అడ్డుకునే సత్తా ఉందా? అంటూ ఒక వాదాన్ని లేకుండా చేయాలంటే, వాదాన్ని తలకెత్తుకునే వాడిని లేకుండా చేయాలి. ప్రస్తుతం అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నాడు తీన్మార్ మల్లన్న. ఒకప్పుడు సాధారణ జర్నలిస్టుగా ఉన్న ఆయన, అదే జర్నలిజాన్ని నమ్ముకుని రాష్ట్ర రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా మారారు. ఈ రోజు ఆయన ఈ స్థితిలో ఉండటానికి కారణం, ఎత్తుకున్న ప్రజాసస్యలు, అట్టడుగు వర్గాలకు అండగా నిలబడడం , బీఆర్ఎస్ సర్కారు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దునిమాడటమే. గత ఎమ్మెల్సీ(ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల) ఎన్నికల్లో ఏ పార్టీ సహకారం లేకుండా బరిలోకి దిగి అధికార బీఆర్ఎస్ పార్టీ వెన్నులో వణుకుపుట్టించారు. తొలి ప్రాధాన్యతా ఓటులోనే విజయం సాధిస్తారా? అనేలా దూసుకొచ్చారు. కానీ, అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం కారణంగా చివరకు ఓడిపోయారు. అధికార పార్టీలో ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి తన యూనివర్సిటీలకు సంబంధించిన స్టూడెంట్స్ ని ఓట్ల జాబితాలో చేర్చి అక్రమ ఓట్లతో గెలిచాడంటూ ఎవిడెన్స్ తో సహా ఎలక్షన్ కమిషన్ కు, అప్పుడున్న గవర్నమెంట్ కు ఇచ్చాడు. కానీ పట్టించుకోలేదు. ఎక్కడైనా ఎన్నికలు వస్తే ప్రతి ఎన్నికల్లో ఓట్ల సంఖ్య పెరిగేది చూసాము కానీ ఈసారి గాద్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల సంఖ్య తగ్గింది దానికి కారణం ఏంటి ? నిజం చెప్పాలంటే ఆ ఎన్నికల్లో నైతిక విజయం తీన్మార్ మల్లన్నదే అని చెప్పుకోవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు అని బయ్యారం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

### మల్లన్నను టార్గెట్ చేసిన మూడు పార్టీలు

తీన్మార్ మల్లన్న ఇప్పుడు, అదే ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో మళ్లీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఇప్పుడు అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి దిగారు. ఈసారి ఆయన విజయాన్ని అడ్డుకోవాలని కాంగ్రెస్ పార్టీలోని ఓ వర్గంతో పాటు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సైతం ప్రయత్నాలు చేయడం ఇక్కడ ఆలోచించాల్సిన విషయం. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న తీన్మార్ మలన్న ఆ తర్వాత బీజేపీ పార్టీలో చేరారు. కొద్ది రోజుల్లోనే కమలం పార్టీకి దూరం అయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీకి దిగారు.

### మల్లన్నను ఎలాగైనా ఓడించాలని బీఆర్ఎస్ పార్టీ ఎంత కష్టపడాలో అంత కష్టపడుతోంది

ప్రత్యేకంగా ఓ సోషల్ మీడియా టీమ్‌ను ఏర్పాటు చేసుకుని ఆయనపై దాడి మొదలు పెట్టింది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో నుంచి దిగిపోవడానికి కారణాల్లో మల్లన్న ఒకడు కావడంతో ఆయనపై ఈ ఎన్నికల్లో ప్రతీకారం తీర్చుకునేందుకు శక్తినంతా ధారపోస్తోంది. ఏకంగా కేటీఆర్ కనుసన్నల్లోనే సోషల్ మీడియా టీమ్ పని చేయడం విశేషం. నిజానికి బీఆర్ఎస్ ను గద్దె దించడం కోసం తీన్మార్ మల్లన్న చేసిన పోరాటాన్ని అభినందించకతప్పదు. ఒక వ్యక్తి, రూలింగ్ లో ఉన్న పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రాణాలు తెగించి కొట్లాడ్డం మర్చిపోకూడదు. ప్రాణాలు పోయినా ఫర్వాలేదని కేసీఆర్, కేటీఆర్, సంతోష్ రావు లాంటి వాళ్లకు ఎదిరించి, ప్రజలను జాగృతం చేసిన కమిట్మెంట్ గొప్పది. అదే కోపంతో ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన ఓటమి కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అటు బీజేపీ సైతం ఆయనను ఓడించాలని తెగ ఆరాటపడుతోంది. కష్టకాలంలో బీజేపీలో చేరిన ఆయన, ఆ తర్వాత పార్టీని వీడి వెళ్లిపోయాడనే కోపం బీజేపీ నాయకులలో ఉంది. అందుకే ఆయన ఓటమికి ప్రయత్నిస్తున్నారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ బీసీవాదాన్ని పట్టుకుని లిజర్నలిస్టు స్థాయి నుంచి ఈ స్థాయికి ఎదిగి గతంలో మాట్లాడిన మాటలను తీసుకుని సోషల్ మీడియాలో ఆయనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఆయా సందర్భాలను బట్టి ఆయా నాయకులు మాట్లాడే మాటలు ఉంటాయి. అలాంటప్పుడు మల్లన్న మాటలను తప్పు బట్టాల్సి అవసరం ఏముంది?

### మలన్న గెలుపును అడ్డుకోవడం సాధ్యమేనా?

ఒకప్పుడు అద్దె ఇంటిలో ఉన్న మల్లన్న ఇప్పుడు విలువైన కార్లలో తిరుగుతున్నారు. కోట్ల రూపాయలు సంపాదించాడంటూ మరో ప్రచారం మొదలు పెట్టారు. అంటే, ఒకప్పుడు రెంట్ ఇంట్లో ఉన్న అతడు ఎప్పుడూ అలాగే ఉండాలా? డబ్బులు సంపాదించడంలో తప్పేముంది? ఒకప్పుడు అనామకులుగా రాజకీయాల్లోకి వచ్చిన కొంత మంది నాయకులు కోట్లకు కోట్లు పడగలెత్తలేదా? డబ్బు ఎవరైనా సంపాదించుకోవచ్చు. అక్రమాలు చేయకుండా ఉంటే చాలు. అవగాహన లేని కొంతమంది వాళ్లలో ఉన్న విషాన్ని వెలగక్కుతున్నారు తీన్మార్ మల్లన్న పై. మల్లన్నను ఇంత మంది టార్గెట్ చేస్తున్నారంటే? నైతికంగా ఆయన విజయం సాధించినట్లే. ఎన్ని శక్తులు ఎదురైనా రాబోయే ఎన్నికల్లో ఆయన గెలుపును ఆప డం అంత సులభం కాదనే చెప్పుకోవచ్చు. ఒకటి మాత్రం నేను చెప్ప గలను ఇప్పుడున్న పరిస్థితులలో తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తు లు ప్రజలకు అవసరం ఈ సొసైటీలో నిలబడాలి. ఇప్పుడు తీన్మార్ మల్లన్న అంటే గిట్టని ఒక వర్గం ఆయన పై పరోక్షంగా దాడికి దిగినప్పుడు ఓటర్లుగా తీన్మార్ మల్లన్నకు అండగా నిలబడాల్సిన అ వ సరంఉందనిఅన్నారు.కాంగ్రెస్ప్రచారంఆపార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# జాతీయ పండుగ సెలవులకు మస్టర్ ఎందుకు ఇవ్వకూడదు..?

**- కాంట్రాక్టు కార్మికుల సమస్యల మీద ఎందుకింత వివక్షత - (పిఎస్‌సిడబ్ల్యుయు) ఐఎఫ్‌టియు**

**ఇల్లందు, మే 25 (పిసిడబ్ల్యు న్యూస్):** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మికుల 10 డిమాండ్లపై సంతకాలతో కూడిన వినతిపత్రం ఈరోజు డి,బ్లాక్ ఇంజనీర్ శ్రీనివాస్ కు ఇచ్చారు. సివిల్ డిపార్టెంట్లో కార్మికుల సీఎం పిఎఫ్ సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లనే జాప్యం జరిగిందనీ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి 2022 వరకు పిఎఫ్ కమిషనర్ కార్మికుల ఎకౌంట్లో జమ చేశారని 2023,24 సింగరేణి వద్దనే ఉన్నాయని పిఎఫ్ ఆఫీస్ కు పంపలేదనిసీఎం పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ సింగరేణి అధికారుల సమక్షంలోనే యూనియన్ నాయకులకు తెలియజేశారని అన్నారు. వెంటనే అధికారులు ఈ రెండు సంవత్సరాల పిఎఫ్ సంబంధించినటు వంటి లెక్కలు పంపాలని కోరారు. చట్ట ప్రకారంగా రావాల్సిన జాతీయ పండుగ సెలవులకు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు మస్టర్ తో కూడిన సెలవును అధికారులు ఇవ్వడం లేదన్నారు. శుక్రవారం పని చేస్తే డబల్ మాస్టర్ ఇవ్వాలి ఇది కూడా ఇవ్వటంలేదన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం జోక్యం చేసుకొని కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పాయం వెంకన్న బ్రాంచ్ అధ్యక్షులు కె వెంకట బాయ్ యూనియన్ కోశాధికారి రావుల సత్యనారాయణ, రాజేశ్వరి, గణేష్, వెంకన్న, శ్రీను



కొమ్మాలు వెంకటేష్,గోపి పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**

**వరంగల్ ప్రతినిధి, మే 25 పిసిడబ్ల్యూ న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పాఠశాలలు ప్రారంభం కాకముందే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, డి ఆర్ డి ఓ కౌసల్యదేవిలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించి నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయుటకు పలు ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆదర్శ పాఠశాలల కమిటీలచే గుర్తించిన 459 ప్రభుత్వ పాఠశాలలలో




అభివృద్ధి పనులు చేపట్టగా ఇప్పటికే 131 పాఠశాలలో అభివృద్ధి సుందరీకరణ పనులు పూర్తయ్యాయని, మిగతా పాఠశాలల్లో కొనసాగుతున్న పనులు వివిధ పురోగ దశలో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఇంజనీరింగ్ అధికారులు సంజయ్ కుమార్, రవి కిరణ్, సారంగం, రంగారావు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

**- జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య**

**వరంగల్ ప్రతినిధి, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య నేడోక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్. యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే,



ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి ఐ.డి.)లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల ఓటర్‌లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు మే, 27న సమయం కేటాయించి తమ ఓటు హక్కును విధిగా వినియోగించు కోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఆ ప్రకటనలో కోరారు.

# రాకేష్ రెడ్డిని గెలిపిస్తేనే జాబ్ క్యాలెండర్ వస్తుంది : బాల్క సుమన్

**వరంగల్,మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** అరచేతికి తేనె పూసి మోచేత్తో సీఎం రేవంత్‌రెడ్డి నాకమంటున్నాడు. 420 మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ఉచిత బస్సు తప్పా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఐదు నెలల పాలనలో ఒక్క జాబు క్యాలెండర్ లేదన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసిందని మండిపడ్డారు.మూడు వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో నాలుగు లక్షల మందికి పైగా పట్టభద్రులు ఉన్నారు. పట్టభద్రులే నాలుగు కోట్ల ప్రజలకు గొంతుక కావాలన్నారు. మూడు జిల్లాలు చైతన్యానికి ప్రతీక అని ప్రశంసించారు. రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజారాజ్యం పేరుతో పైసల రాజ్యాన్ని నిర్మించుకున్న రేవంత్ రెడ్డికేసీర్ సంక్షేమ పథకాలకు కోత పెట్టారని విమర్శించారు. తీన్మార్ మల్లన్నవి బ్లాక్‌మెయిల్ రాజకీయాలన్నారు. రేవంత్ రెడ్డి దురహంకారాన్ని గద్దెదించినందుకు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలన్నారు. కాకతీయ కళాతోరణం చార్మినార్ తీసేస్తా అన్న రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. రాకేష్ రెడ్డిని గెలిపిస్తేనే జాబ్ క్యాలెండర్ వస్తుంది. నిరుద్యోగ భృతి వస్తుంది. రైతులకు రైతుబంధు రైతు భరోసా వస్తుంది. 18 ఏళ్లు నిండిన



అమ్మాయిలకు స్కూటీలు వస్తాయన్నారు.

# పర్వతారోహకురాలు పూర్ణను అభినందించిన మంత్రి సీతక్క





**హైదరాబాద్,మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి చెందిన పర్వతారోహకురాలు పూర్ణ మాలావత్ అతి పిన్న వయస్సులోనే ఎవరెస్ట్ అధిరోహించిన బాలికగా రికార్డు సృష్టించింది. ఎవరెస్టును ఎక్కి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కను పూర్ణ కుటుంబ సభ్యులు శనివారం కలిశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క పూర్ణను అభినందించి, సత్కరించారు. అంతే కాకుండా ఆమె ఇప్పటివరకు ఎవరెస్ట్ శిఖరంతో పాటు, ఆఫ్రికాలోని కిలిమంజారో, యూరప్‌లోని ఎల్‌బ్రస్, దక్షిణ అమెరికాలోని అకోన్‌కాగస్, ఓసెనియాలోని కార్టెన్జ్ పిరమిడ్, అంటార్కిటికాలోని విన్సన్, ఉత్తర అమెరికాలోని దెనాలి వంటి శిఖరాలను, అతి ఎత్తయిన పర్వతాలను అధిరోహించి 'ప్రపంచంలోని అతి పిన్న వయస్కురాలు'గా చరిత్ర సృష్టించిందని సీతక్క కొనియాడారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న క్రమంలో 100కు కాల్ చేసిన గ్రామస్తులు.. స్పందించిన పోలీసులు



**చిట్యాల, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామం లోని చలి వాగు నుండి ఎలాంటి పరిమిషన్ లేకుండా పగలు, రాత్రులు కాంగ్రెస్ నాయకుడైన వ్యక్తి అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడని కొందరు నవాబుపేట గ్రామస్థులు 100 నెంబర్ కు కాల్ చేయగా పోలీస్ అధికారులు వచ్చి ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.. గ్రామ ప్రజల కోరిక మేరకు వెంటనే స్పందించి చర్య తీసుకున్న చిట్యాల పోలీస్ అధికారులకు గ్రామస్తులు ధన్యవాదములు తెలియచేసారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే వారిమీద కఠిన చర్యలు తీస్కుంటామని తెలిపారు.

# పట్టణ నడిబొడ్డున అక్రమ భవన నిర్మాణం?!

**- నిబంధనలు గాలికి.. భవనం ఆకాశానికి !**

**- పురపాలకం కనుసన్నల్లో నిర్మాణం?**





**పరకాల, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పురపాలక సంఘం పరిధిలో నీ కూరగాయల మార్కెట్ రహదారిలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం జరుగుతోంది. నిబంధనలను గాలికి వదిలేసి ఆకాశ హార్మియంగా కట్టడం యదేచ్ఛగా కొనసాగుతోంది. పట్టణంలోని నడిరోడ్డు మీద భవనం నిర్మిస్తున్న పురపాలకు ఎవరు అభ్యంతరం చెప్పడం గాని, నిర్మాణాన్ని అడ్డుకోవడం గానీ ఇప్పటివరకు జరగలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది అంతా అధికార పార్టీ ప్రోద్బలమా? లేక మామూళ్ల దందాన అని పలువురు చర్చించుకోవడం గమనార్హం. ఆ అక్రమ భవన నిర్మాణం పై భారతీయ జనతా పార్టీ పరకాల ప్రాంత నాయకులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు. పరకాల పురపాలక సంఘం నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకోకపోతే తీవ్ర నిరసన ఆందోళనలు చేపడతామని బిజెపి నాయకులు హెచ్చరించారు. నిబంధనల ప్రకారం భవన నిర్మాణం జరిగేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రీవారి సేవలో వంశీకృష్ణ, శ్రీనివాస్, పద్మజ దంపతులు



**విశాఖపట్నం ప్రతినిధి, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం కూట మీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు కుటుంబ సమేతంగా తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. దర్శనానంతరం స్వామి వారి ప్రసాదాలను స్వీకరించారు. మాట్లాడుతూ త్వరలో ఆంధ్రప్రదేశ్లో కూటమి విజయం సాధిస్తుందని, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడుస్తుందని, ప్రజలందరికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజాపాలన వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు సునీల్, రఘు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్



**విశాఖపట్నం ప్రతినిధి, మే 25 (పిసిడబ్ల్యు న్యూస్):** ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో విశాఖ పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ ఆదేశాలతో వన్ను పోలీసులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ చేపట్టారు. సమస్యాత్మక ప్రాంతాల్ని గుర్తించేందుకు పారా మిలటరీ దళాల సాయాన్ని తీసుకున్నారు. వనౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాణిబొమ్మ, ఎంవీడీఎం హై స్కూల్, చిలకపేట, ఉడ్యార్డ్ వీధి, కొత్తరోడ్డు, వెలంపేట, పండా వీధి, ప్రసాద్ గార్డెన్స్, మార్కెట్ ఏరియాల్లో గస్తీ కాశారు. శాంతి భద్రతల పరిరక్షణకు అంతా సహకరించాలని సీఐ భాస్కర్, ఎస్ఐ పురుషోత్తం, ఏఎస్ఐ వెంకటలక్ష్మి, సిబ్బంది కోరారు.

# తీన్మార్ మల్లన్నకు మద్దతుగా చింతపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం

**సిరోల్, మే 25(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం చింతపల్లి గ్రామంలో శనివారం రోజున ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు ఓటు హక్కు కలిగిన గ్రాడ్యుయేట్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ అభ్యర్థికి తీన్మార్ మల్లన్నకు సంబంధించి బ్యాలెట్ లో ఉన్న రెండవ సీరియల్ నెంబర్ లో గల మల్లన్న ఫోటో పక్కన ఎంప్టీ బాక్స్ లో ఒకటి నెంబర్ వేసి మొదటి ప్రాధాన్యత ఓటు హక్కును వినియోగించుకొని భారీ మెజారిటీతో తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుజేరిపోతుల మహేష్ గ్రామ పార్టీ ఇంచార్జ అంజయ్య మాజీ ఎంపీటీసీ భూక్యా హతిరామ్. భూక్యా లక్పతి సొసైటీ నెంబర్ భూక్య సైదులు చీర అశోక్ గౌడ్ కుర్ర యాకయ్య ఎస్కే జానీ మియా . దొంతగాని వీరన్న భుక్య లాల్ సింగ్ భూక్యా కృష్ణ మోతే సీతారాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 9 మంది పేకాట రాయుల్ల అరెస్ట్

**- సుమారు 40 వేల రూపాయల పట్టివేత**

**- బయ్యారం ఎస్ఐ మౌలానా..**



**బయ్యారం, మే25 (పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో గంధంపల్లి గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్నారనే సమాచారం రాగా మహబూబాబాద్ డిఎస్పి ఆదేశానుసారం ఉదయం అట్టి గృహమును బయ్యారం ఎస్సై మౌలానా ఆధ్వర్యంలో తన సిబ్బంది తో కలిసి సోదా చేయగా 9 మంది మగ వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారని వారి వద్ద నుంచి 40,850/- నగదు,5 సెల్ ఫోన్స్ ,మరియు పేక ముక్కలు స్వాధీ న పర్చుకొని సదరు నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సై అంటున్న ఆశావహులు

- ఎన్నికల ప్రకటన కోసం ఎదురు చూస్తున్న విద్యావంతులు యువత
- బస్తీల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు
- గ్రామాల్లో పేరు కలిగిన నాయకుల మెప్పు కోసం ప్రయత్నాలు ముమ్మరం
- సర్పంచుల పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో తీవ్ర నిర్లక్ష్యం
- ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పడకేసిన పాలన పట్టించుకోని అధికారులు
- స్థానిక సంస్థల ఎన్నికలతోనే గ్రామ పాలనకు పూర్వావైభవం






**జహీరాబాద్,మే25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొండ నాలుకకు మందు పెడితే ఉన్న నాలుక ఊడినట్టు ప్రత్యేక గ్రామ అధికారుల పాలన తిరుం దని, గ్రామాలకు సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు లేకపోవడంతో ప్రత్యేక అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామలే దేశానికి పట్టుగొ మ్మలు, గ్రామ పాలన సరిగ్గా ఉంటేనే రాష్ట్రమైన, దేశమైన అభివృద్ధి చెందుతుందని మహాత్మా గాంధీ ఎన్నో సందర్భాల్లో చెప్పిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తు న్నాయి. సర్పంచుల ఎన్నికల ఊహాగానాలతో గ్రామాల్లో ఇప్పటికే పోటీ చేయడానికి అర డజనుకుపైగా ఆశావహులు సిద్ధం అవుతున్నారు. గత మూడు రోజుల క్రితం సామాజిక మాధ్యమాల్లో గత పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు యధావిధిగా ఉంటాయని చక్కర్లు కొడుతుండటంతో గత ఎన్నికల్లో గెలిచిన, ఓడిపోయిన ఆశావహులతో పాటు కొత్త నాయకులు పోటీకి సై అంటున్నారు. మూడు నెలల క్రితం సర్పంచుల పదవి కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలనను సాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఆశయం ప్రజలకు మేలు చేయాలని ఉన్న గ్రామాల్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యంతో నిరుగారిపోతుంది. సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు నాయకులు, పేరు మోసిన కార్యకర్తలు ఆసక్తి కనబరుస్తూ గ్రామాల్లో ఏ చిన్న విందు, వినోదం కార్యక్రమం ఉన్న ఇట్టే వాలిపోయి హడావిడి చేస్తున్నారూ. మరికొందరు నాయకులు యువతను ఆకట్టుకోవడానికి క్రీడా ఈవెంట్లు నిర్వహిస్తూ తమ స్వప్నం నెరవీచేందుకు తహతహలాడుతున్నారు. గ్రామాల్లోని పెద్ద కుటుంబంలో పేరు ఉన్న వ్యక్తులను ప్రసన్నం చేసుకోవడనికి, వారి ఆశీస్సుల కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. విద్యావంతులు, యువత ఎన్నికల్లో సత్తా చాటి తమ గ్రామాలను అభివృద్ధి పథంలో నడపడానికి ఉత్సాహ వంతంగా ఉన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికల ప్రకటన ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు లేదా నలుగురు ఆశావహులు పోటీకి సిద్ధం అవుతుండగా, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం అయిన బీఆర్ఎస్ పార్టీ తరపున ఇద్దరు లేదా ముగ్గురు పోటీల్లో ఉండే అవకాశం ఉందని, ఇక పార్లమెంట్ ఎన్నికల్లో తన ఉనికి కోసం ముమ్మర ప్రయత్నాలు చెసిన భారతీయ జనతా పార్టీ నుంచి కూడా పోటీలో నిలిచే అవకాశం ఉందని రాజకీయ పండితులు అభిప్రాయపడు తున్నారు. గత ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్లు మరోసారి రిపీట్ అయితే పర్వాలేదు, ఒకవేళ ప్రభుత్వం నూతన రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళితే ఆశావహుల జాబితా మారే అవకా శం ఉంది. చూడాలి మరి ఎన్నికల నోటిఫికేషన్ నాటికి ఇంకేత మంది ఆశావహులు పోటీకి సిద్ధం అవుతారో లేక తమ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తారో వేచిచూడాలి. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి సర్పంచులు, వార్డు సభ్యులు వచ్చినప్పుడే గ్రామ పాలనకు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.

# భూసారంతోనే మేలైన దిగుబడి



**గంగాధర, మే 25(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామంలో భూసరంతోనే మేలైన పంటల సాగు అవుతుందని ఎరిస్ ఆగ్రో ప్రతినిధులు పేర్కొన్నారు. గంగాధర మండలం లోని పలు గ్రామాల్లో ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ఆధారంగానే రైతులు పంటలకు ఎరువులను వాడాలని సూక్ష్మ పోషకాలు సరియగు పద్ధతిలో సరైన సమయంలో సరైన మోతాదులో వాడాలని ఎరిస్ ఆగ్రో డెవలప్మెంట్ ఆఫీసర్ రాజు అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు, జూనియర్ ఆఫీసర్ భరత్, మనోహర్ తిరుపతి నరేష్ హరీష్‌లు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం శ్రీ కొండగట్టు ఆంజనేయ దేవస్థాన ప్రాంగణంలోని హరితహోటల్ లోని సికింద్రాబాద్ గణపతి దేవాలయం చైర్మన్ తెలంగాణ పద్మశాలి సంఘం కార్యదర్శి ఎస్ఎస్ జయరాజ్ ఆధ్వర్యంలో కొండగట్టు హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ స్వామివారికి చేనేత పట్టువస్త్రాలను స్వయంగా నేసి సమర్పిస్తారు నేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.


# చిట్యాల హాస్పటల్ నేమ్ బోర్డు లేక నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు



**చిట్యాల, మే 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్‌లోమెయిన్ గేటు ముందు హాస్పటల్ పేరు బోర్డు లేక నెలలు గడుస్తున్న పట్టించుకో అధికారులు మండల కేంద్రంలో ఉన్న ప్రజలు హాస్పిటల్ నేమ్ బోర్డు లేక ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు హాస్పిటల్ పేరు బోర్డు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# అవినీతిని అంతం చేయలేమా?

**నడికూడ, మే 25 (పిసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా అవినీతికి అడ్డుకట్ట పడటం లేదు. ప్రతి ఉద్యోగి ఉద్యోగంలో చేరే సమయంలో ఉన్న ఆస్తిపాస్తులు గుర్తించి తర్వాత కొంత నిర్ణీత కాలానుగుణంగా ఎప్పటికప్పుడు శాస్త్రీయ బద్ధంగా ఆస్తులను మదింపు చేసినట్లయితే ప్రయోజనం ఉంటుంది. అవినీతికి పాల్పడే అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసివేసే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవినీతి కేసుల్లో సత్వర విచారణలు జరిపి న్యాయస్థానాలు నిందితులకు కఠినశిక్షలు విధించాలి. ప్రభుత్వం శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించడం చాలా అవసరం. కేసుల విచారణలో నెలల తరబడి జాప్యం, శిక్షల విషయంలో సందిగ్ధత వలన అవినీతిపరులు మరింత విచ్చలవిడితనానికి పాల్పడే అవకాశముంది. పెండింగ్ కేసుల విచారణ కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి నిందితులకు వేగంగా శిక్షలు విధించాలి.ప్రతి కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖ ఫోన్‌నెంబర్లను ప్రదర్శించాలి.భగవంతుడు సర్వాంతర్యామి అని ఆనాడు భాగవతంలో పోతనామాత్యుడు రాసిన పద్యం ప్రహ్లాదుడితో పలికించిన వర్ణన అద్భుతం. నేడు మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా భగవం తుడు అన్నింటా నెలకొని ఉన్నాడో లేదో తెలియదు. కానీ అవినీతి మహమ్మారి మాత్రం ప్రతిచోట తిష్టవేసి కోరలు చాస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి వేళ్లూనుకుపోతోందనడానికి ప్రతినిత్యం ఏదో ఒక శాఖకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకొంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడుతుండటమే నిదర్శనంగా నిలుస్తున్నది. ప్రస్తుతం అవినీతి ఎయిడ్స్, కేన్సర్ కన్నా వేగంగా సమాజాన్ని, వ్యవస్థలను, సామాన్య ప్రజలను దహించివేస్తోంది. వేలాది రూపాయల జీతం తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాన్ని నిజాయితీతో ప్రజలకు సేవచేయాల్సిన కొందరు లంచగొండులు అది చాల దన్నట్లు అధిక సంపాదనకు అడ్డదారులు తొక్కుతున్నారు.కొందరు అవినీతి అక్రమార్కుల ప్రవర్తన ఫలితంగా మొత్తం ఉద్యోగవర్గాలు సమాజంలో తలదించుకునే పరిస్థితులు కల్పిస్తున్నారు.ఉద్యోగ నిర్వహణ, ప్రజాసేవ పక్కనపెట్టి అక్రమార్జనే అసలు పనిగా పెట్టుకొని ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తున్నారు. అవినీతి అనకొండల దోపిడీకి సామాన్యుడు ప్రతిరోజు బలవ్వతూనే ఉన్నాడు. లంచాలకు రుచి మరిగిన ఉద్యోగులు ఏటా వందల మంది అవినీతి నిరోధక శాఖకు చిక్కినా పరిస్థితిలో మార్పురావడం లేదు.ప్రభుత్వ శాఖ ఏదైనా సరే పేద ప్రజలను వదలకుండా జలగల్లా పీల్చిపిప్పి చేస్తున్నారు. గ్రామం నుంచి మొదలు దేశ రాజధాని వరకు ప్రతి రంగంలో






అవినీతి జాడ్యం శాఖోపశాఖలుగా విస్తరించింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఎసిబికి పూర్తిస్థాయి స్వేచ్ఛనిచ్చింది. దీంతో ఎసిబి లంచగొండుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ పకడ్బందీగా కేసులు పెడుతోంది. అవినీతి నిరోధక శాఖ తాను నమోదు చేసిన కేసుల జాబితాను తాజాగా విడుదల చేసింది. ఏడాది దాదాపు 25 శాతం అదనంగా అవినీతి చేపలు చిక్కినట్లు స్పష్టమవ్వతోంది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో అత్యధికంగా వరుసగా ఐదో ఏడాది కూడా రెవెన్యూశాఖ అవినీతిలో మొదటిర్యాంకు దక్కించుకుంది. ముఖ్యమంత్రి కార్యాలయం, ఇంటెలిజెన్స్ విభాగం ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నా రెవెన్యూశాఖలో మార్పురావడం లేదు.రెవెన్యూశాఖనే అగ్రస్థానంలో ఉంది.వాస్తవానికి అవినీతి అక్రమాలు ప్రతిశాఖలో తెరమాటున నిత్యకృత్యమైపోతోన్నా అక్కడక్కడ తెరమీదకు వచ్చేవి కొన్ని మాత్రమే. కొన్ని ప్రభుత్వ కార్యాల యాల్లో లంచం ఇస్తే కానీ ఫైలు ముందుకు కదలదు. లేదంటే ప్రజలను కాళ్లు అరిగేలా తమ చుట్టూ తిప్పుకుంటారు. సహనం, ఒపిక నశించిన ప్రజలు సొమ్ములు సమర్పిస్తున్నారు.లేనట్లయితే ఎసిబిని ఆశ్రయిస్తున్నారు. అటువంటి పరిస్థితులలోనే ఎసిబి కేసులు కొన్ని నమోదవ్వతున్నాయి. కొంతమంది ఉద్యోగుల్లో స్వార్థం పెరిగిపోయి విలాసాలకు తాను అలవాటుపడి కుటుంబా లను ఆ రొంపిలోకి దింపి లంచాలకు తెగబడుతున్నారు. పది సంవత్సరాలు సర్వీసైనా చేయకముందే ఖరీదైన కార్లను, బంగళా లను కొనుగోలు చేస్తూ అక్రమాస్తులు దండిగాపోగేస్తున్నారు.అక్రమ వసూళ్లు, కమిషన్‌లకు తెగబడే కొన్ని శాఖల్లోని ఉద్యోగులు విధుల అనంతరం రోజువారీగా పంపకాల్లో మునిగిపోవడం సర్వ సాధారణం. అటువంటి ఉద్యోగులకు తమ జీతభత్యాలకు సంబం ధించిన అవగాహన ఏమాత్రం ఉండదు.ఎసిబి కేసులు నమోదవ్వటం వారి విచ్చలవిడితనాన్ని నిరూపిస్తున్నది. ఎసిబికి పట్టుబడటం అవినీతి అక్రమాలకు అద్దంపడుతు న్నది. అవినీతి కేసుల్లో చిక్కుకున్న ఉద్యోగులు తమకున్న డబ్బు, పలుకుబడి ద్వారా అతి తక్కువ కాలంలోనే కేసులను మాఫీ చేయించుకుంటూ తిరిగి ఉద్యోగంలో చేరి పదోన్నతులు పొందు తున్న ఉదాహరణలు కోకొల్లలు. అవినీతి నిరోధకశాఖ అధికారులు లంచాలు తీసుకుంటూ లేదా అక్రమాస్తులు కూడేసిన వారిని పట్టుకున్నప్పుడు అందులో ఎక్కువ మంది పూర్వసంవత్సరాలలో ఉత్తమ అధికారులుగా, సమర్థులుగా గుర్తింపబడినవారే ఉండటం విడ్డూరంగా ఉంటున్నది. వాస్తవానికి ప్రతి ప్రభుత్వ శాఖలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేస్తున్న వారు ఎక్కువ మొత్తంలో ఉంటున్నప్పటికీ కొద్దిమంది లంచావతారుల వలన వారు మనస్థాపానికి గురవ్వతున్నారు. కొన్నిచోట్ల నేను లంచం తీసుకోను అనే బోర్డులు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా అవినీతికి అడ్డుకట్ట పడటం లేదు. ప్రతి ఉద్యోగి ఉద్యోగంలో చేరే సమయంలో ఉన్న ఆస్తిపాస్తులు గుర్తించి తర్వాత కొంత నిర్ణీత కాలానుగుణంగా ఎప్పటికప్పుడు శాస్త్రీయ బద్ధంగా ఆస్తులను మదింపు చేసినట్లయితే ప్రయోజనంఉంటుంది. అవినీతికి పాల్పడే అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసివేసే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవినీతి కేసుల్లో సత్వర విచారణలు జరిపి న్యాయస్థానాలు నిందితులకు కఠిన శిక్షలు విధించాలి. ప్రభుత్వం శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించడం చాలా అవసరం. కేసుల విచారణలో నెలల తరబడి జాప్యం, శిక్షల విషయంలో సందిగ్ధత వలన అవినీతిపరులు మరింత విచ్చలవిడితనానికి పాల్పడే అవకాశముంది. పెండింగ్ కేసుల విచారణ కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి నిందితులకు వేగంగా శిక్షలు విధించాలి. ప్రతి కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖ ఫోన్‌నెంబర్లను ప్రదర్శించాలి. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తే అవినీతికి అది విరు గుడుగా పనిచేస్తుంది. అన్నింటికి మించి లంచగొండుల విషయం లో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

# మందుబాబులకు షాకుల మీద షాకులు..రెండు రోజులు వైన్స్? బంద్




**నడికూడ, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈనెల 27న వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉపఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల పోలింగ్ జరిగే మూడు జిల్లాల్లో వైన్స్ షాపులు, బార్లను 48 గంటల పాటు బంద్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఉప ఎన్నిక నేపథ్యంలో (మే 25) సాయంత్రం 4.00 గంటల నుంచి 27న సాయంత్రం 4.00 గంటల వరకు వైన్ షాపులు, బార్‌లు బంద్ చేయాలని నడికూడ మండలంలోని పార్క్ లేన్ వైన్ షాప్ ను పరకాల ఎక్సైజ్ శాఖ ఎస్సై సులోచన వారికి సిబ్బందితో కలిసి వైన్ షాపును రెండు రోజులపాటు చేస్తున్నట్టు వారు తెలిపారు. మరోవైపు ఈ ఎన్నికను రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోగా.. ఆ మేరకు ప్రచారం మైక్ మూగబోయి. అయితే.. ఉపఎన్నిక బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో కలిపి మొత్తం 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.

# చెన్నై బీచ్‌లో ఐపీఎల్ ట్రోఫీ.. ఫొటోషూట్ పిక్స్ వైరల్



ఐపీఎల్ పదిహేడో సీజన్ ఫైనల్ ఫైట్‌కు సండేతో తెరలేనుంది. రికార్డు స్కోర్లతో, ఉత్కంఠ పోరాటాలతో, ఆఖరి ఓవర్ థ్రిల్లర్స్‌తో రంజుగా సాగిన ఈ మెగా టోర్నీ చాంపియన్ ఎవరో చెపాక్‌లో తెలిసిపోనుంది. టైటిల్ పోరుకు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ సారథి శ్రేయాస్ అయ్యర్‌లు ఫొటోషూట్‌లో పాల్గొన్నారు.చెన్నైలోని బీచ్‌లో.. ఇసుకతిన్నెల్లో ఉన్న పడవ మీద ఇద్దరూ కూర్చొని ఐపీఎల్ ట్రోఫీతో సందడి చేశారు. ఆ ఫొటోలను ఐపీఎల్ నిర్వాహకలు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# సన్‌రైజర్స్‌కు వీళ్లు.. కోల్‌కతాకు వాళ్లు..
# ట్రోఫీ మురిపెం ఎవరిదో..?




పదిహేడో సీజన్‌లో సంచనల బ్యాటింగ్ ప్రదర్శనతో హైదరాబాద్ అదరగొడితే.. కోల్‌కతా ఓపెనర్ల విధ్వంసం, స్పిన్ అస్త్రంతో ప్రత్యర్థులను వణికిచింది. సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలు కొండంత అండగా నిలుస్తున్నారు. ఈ సీజన్‌లో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన ఈ జోడీ రెండో వేగవంతమైన(16 బంతుల్లోనే) హాఫ్ సెంచరీలతో రికార్డు నెలకొల్పింది.అయితే.. గత రెండు మ్యాచుల్లో ఈ ఇద్దరూ తమ మార్క్ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. మరోవైపు కోల్‌కతాకు ఓపెనర్ అవతారమెత్తిన ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ తరగని ఆస్తిలా మారాడు. సైలెంట్‌గా సిక్సర్లు కొడుతూ కేకేఆర్‌కు శుభారంభాలు ఇస్తున్నాడు. మరోవైపు ఫిలిప్ సాల్ట్ స్థానంలో వచ్చిన రహ్మనుల్లా గుర్బాజ్ సైతం భారీ షాట్లతో అలరిస్తున్నాడు. **'మిస్సైల్ స్టార్క్'...** మిడిలార్డర్‌లో ఆరెంజ్ ఆర్మీ హిట్టర్లు హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డిలు దంచుతుంటే.. వెంకటేశ్ అయ్యర్, శ్రేయస్ అయ్యర్, ఆంద్రూ రస్సెల్‌లు కేకేఆర్ తరఫున మెరుపులు మెరిపిస్తున్నారు. ఇక బౌలింగ్ విషయానికొస్తే.. మిచెల్ స్టార్క్ నాకౌట్ మ్యాచుల్లో బెంబేలెత్తిస్తున్నాడు. క్వాలిఫయర్ 1లో హెడ్‌ను డకౌట్ చేసిన మిస్సైల్ స్టార్క్ ఆ తర్వాత నితీశ్ కుమార్, షాబాజ్‌లను వెనక్కి పంపి కమిన్స్ సేన ఓటమికి నాంది పలికాడు.దాంతో, క్వాలిఫయర్ 2లో మరోసారి ఈ ఆసీస్ స్పీడ్‌స్టర్ నుంచే హైదరాబాద్ టాపార్డర్‌కు ముప్పు పొంచి ఉంది. పవర్ ప్లేలో యార్కర్లతో వణికించే స్టార్క్‌ను హెడ్, అభిషేక్‌లు ఏమేరకు ఎదుర్కొంటారు? అనేది కీలకం. సన్‌రైజర్స్ ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌లో నటరాజన్ మినహాయిస్తే.. భువనేశ్వర్, ఉనాద్కాట్‌లు వికెట్లు తీయలేకపోతున్నారు. కమిన్స్ సైతం ధారాళంగా పరుగులివ్వడం ఆరెంజ్ ఆర్మీని కలువరపరుస్తోంది. **నిఖార్సైన స్పిన్ ద్వయం,...**ఈ సీజన్‌లో వరుణ్ చక్రవర్తి(20 వికెట్లు), సునీల్ నరైన్(16 వికెట్లు)లు తిప్పేస్తున్నారు. ఈ ఇద్దరు నిఖార్సైన స్పిన్నర్లతో ప్రత్యర్థులకు చెక్ పెడుతూ వస్తున్న కోల్‌కతా ఫైనల్లోనూ వీళ్లనే నమ్ముకుంది. బంతి గింగిరాలు తిరిగే చెపాక్ పిచ్‌పై ఈ స్పిన్ ద్వయం సన్‌రైజర్స్ బ్యాటర్లను ఇరుకున పెట్టడం ఖాయం.మన హైదరాబాదీ లెఫ్టార్మ్ స్పిన్నర్లు షాబాజ్, అభిషేక్‌లు క్వాలిఫయర్ 2లో రాజస్థాన్ ఫైనల్ ఆశలపై నీళ్లు చల్లారు. ఫైనల్లోనూ వీరిద్దరూ చెలరేగితే హైదరాబాద్‌కు విజయావకాశాలు ఉన్నట్టే. ఇక కెప్టెన్సీ పరంగా చూస్తే.. నిరుడు రెండు ఐసీసీ ట్రోఫీలు గెలిచిన కమిన్స్ తన వ్యూహాలతో శ్రేయస్ అయ్యర్‌పై పైచేయి సాధించే చాన్స్ ఉంది. అదే జరిగితే సన్‌రైజర్స్ ఖాతాలో రెండో ట్రోఫీ చేరినట్టే.

# సన్‌రైజర్స్‌కు మూడో ఫైనల్.. 'ఆల్‌టైమ్ రికార్డు' ఆ జట్టుదే..!



ఐపీఎల్ పదిహేడో సీజన్ ఆఖరి అంకానికి చేరింది. టోర్నీ ఆసాంతం అదరగొట్టిన రెండు జట్లు టైటిల్ పోరులో తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఈ ఏడాది రికార్డు స్కోర్లతో ఐపీఎల్ చరిత్రనే తిరగరాసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మూడో ఫైనల్లో అడుగుపెట్టింది. ఉత్కంఠ రేపిన క్వాలిఫయర్ 2లో రాజస్థాన్ రాయల్స్‌పై సంచలన విజయంతో రెండో టైటిల్ వేటకు సిద్ధమైంది.తొలిసారి 2016లో టైటిల్ పోరుకు దూసుకెళ్లిన ఆరెంజ్ ఆర్మీ చాంపియన్‌గా అవతరించింది. అనంతరం 2018లోనూ ఫైనల్ చేరినా చెన్నై సూపర్ కింగ్స్ ధాటికి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు ఫైనల్ ఆడిన ఆల్‌టైమ్ రికార్డు మాత్రం సీఎస్కేదే. ఆ జట్టు ఏకంగా పది పర్యాయాలు టైటిల్ వేటలో నిలవడమే కాకుండా ఐదు ట్రోఫీలు కొల్లగొట్టింది. సీఎస్కే తర్వాత ఎక్కువ ఫైనల్స్ ఆడిన రికార్డు ముంబై ఇండియన్స్ పేరిట ఉంది. ఆరుసార్లు టైటిల్ ఫైట్‌లో తలపడిన ముంబై ఏకంగా ఐదు ట్రోఫీలు ఎగరేసుకుపోయింది. ఇక ప్రస్తుత ఫైనలిస్ట్ కోల్‌కతా నైట్ రైడర్స్ విషయానికొస్తే.. ఇది ఆ జట్టుకు నాలుగో ఫైనల్. గతంలో గౌతం గంభీర్ సారథ్యంలో కోల్‌కతా రెండు సార్లు (2012, 2014) చాంపియన్‌గా నిలిచింది. 2021లో కేకేఆర్ పోరాడినా చివరకు చెన్నై గెలుపొందడంతో ట్రోఫీ చేజార్చు కుంది. ఇక.. సన్‌రైజర్స్‌తో పాటు రాయల్ చాలెంజర్స్ బెంగ ుళూరు మూడో స్థానంలో కొనసాగుతోంది. 2009, 2011, 2016లో ఆర్సీబీ టైటల్ పోరుకు దూసుకెళ్లినా కప్పు మాత్రం కొట్టలేకపోయింది.

# 'సన్‌రైజర్స్‌కు అభినందనలు.. ఆల్ ది బెస్ట్'.. కేటీఆర్ ట్వీట్

ఐపీఎల్ పదిహేడో సీజన్ ఫైనల్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం ఆరెంజ్ ఆర్మీకి అభినందనలు తెలియజేశారు. టైటిల్ పోరులో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. అందులో..'సన్‌రైజర్స్ జట్టుకు అభినందనలు. ఆల్ ది బెస్ట్' అని ఆయన రాసుకొచ్చారు. ఆ పోస్ట్‌కు భారీగా లైక్స్ వచ్చాయి.పదిహేడో సీజన్‌లో రికార్డు స్కోర్లతో ప్రకంపనలు రేపిన సన్‌రైజర్స్ రెండో టైటిల్ వేటకు సిద్ధమైంది. ఆదివారం మే 26న చెన్నైలోని చెపాక్ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఢీ కొట్టనుంది. క్వాలిఫయర్ 1లో కోల్‌కతా చేతిలో చిత్తైన హైదరాబాద్ జట్టు క్వాలిఫయర్ 2లో గర్జించింది.



# భార్యతో విడాకులు.. 70 శాతం సంపద పోయినట్టేనా..?



భారత జట్టు వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు ప్రస్తుతం గడ్డుకాలం నడుస్తోంది. మైదానంలోనే కాదు వైవాహిక జీవితంలో సైతం ఆ ఆల్‌రౌండర్ ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ సారథిగా విఫలమైన పాండ్యా ఇప్పుడు భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడిపోనున్నాడనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అదే జరిగితే డైవర్స్ సెటిల్‌మెంట్ కింద పాండ్యా తన సంపాదనలో సగానికి పైగా సమర్పించుకోనున్నాడు. అవును.. పాండ్యా 70 శాతం సంపద కోల్పోయే చాన్స్ ఉంది.అసలేం జరిగిందంటే.. నటాషా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పాండ్యా పేరును తొలిగించింది. అంతేకాదు 'ఒకరు త్వరలోనే వీధుల్లోకి రానున్నారు' అని ఒక పోస్ట్ పెట్టిం ది. ఆ పోస్ట్ అంతరార్థం ఈ జంట కథ కంచికి చేరినట్టేనని సోషల్ మీడియాలో పోస్ట్‌లు వైరల్ అ య్యాయి. గత కొంతకాలంగా పాండ్యా, నటాషాలు వ్యక్తిగత ఫొటోలు షేర్ చేయడం లేదు. నటాషా పుట్టిన రోజున కూడా పాండ్యా ఒక్క పోస్ట్ కూడా పెట్టలేదు. దాంతో, ఇద్దరి మధ్య దూరం పెరిగిం దని, త్వరలోనే విడాకులు తీసుకోవడం ఖాయమని అనుకుంటున్నారంతా. అయితే.. విడాకుల వార్త లపై అటు నటాషాగానీ, ఇటు పాండ్యాగానీ ఎలాంటి ప్రకటన చేయలేదు.**ప్రేమికుల రోజున రెండోసారి...** స్పెయిన్ మోడల్ అయిన నటాషాకు, పాండ్యాకు కరోనా సమయంలో పెళ్లి అయింది. ఈ జంటకు అగస్త్య అనే పిల్లాడు ఉన్నాడు. అయితే.. హార్దిక్ – నటాషాలు ఈ మధ్యే రెండోసారి వివాహం చేసుకొని వార్తల్లో నిలిచారు. కొడుకు ఉన్నాక మళ్లీ పెండ్లి చేసకోవడానికి కార ణం ఎంటో తెలుసా..? 2020 మార్చి 31న అతికొద్ది మంది సమక్షంలో కోర్టులో హార్దిక్, నటాషాల పెళ్లి జరిగింది.అదికరోనాటైమ్‌కావడంతోసాదాసీదాగా వీళ్లిద్దరూ మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టారు.

# మలేషియా మాస్టర్స్ ఫైనల్లోకి పీవీ సింధు

**కౌలాలంపూర్:** హైదరాబాదీ షట్లర్ పీవీ సింధు.. మలేషియా మాస్టర్స్ ఫైనల్లోకి ప్రవేశించింది. సెమీ ఫైనల్లో బుసానన్ ఆంగ్‌బామ్‌రుంగపాన్‌పై 13–21, 21–16, 21–12 స్కోరుతో పీవీ సిందు విజయం సాధించింది. ఈ ఏడాదిలో బ్యాడ్మింటన్ టోర్నీలో ఫైనల్లోకి ప్రవేశించడం ఇదే తొలిసారి. చివరిసారి 2023 స్పెయిన్ మాస్టర్స్ టోర్నీలో ఆమె ఫైనల్ వరకు వెళ్లింది. ఇవాళ్టి మ్యాచ్ ఆరంభంలో.. పీవీ సింధు తడబడింది. తొలి గేమ్‌లో బుసానన్ ఆధిపత్యం ప్రదర్శించింది. ఆ గేమ్‌ను బుసానన్ ఈజీగా కొట్టేసింది. అయితే రెండో గేమ్‌లో పుంజుకున్న సింధు.. ఆ తర్వాత తన ఆటతీరుతో ఆకట్టుకున్నది. కీలకమైన మూడో గేమ్‌లోనూ పీవీ సింధు తన సత్తా చాటింది. దీంతో మలేషియా మాస్టర్స్ ఫైనల్లోకి పీవీ సింధు ఎంట్రీ ఈజీ అయ్యింది. ఫైనల్లో ఆమె చైనాకు చెందిన జెడ్‌వై వాంగ్‌తో పోటీపడనున్నది.



# రాంచీలో ఓటుహక్కు వినియోగించుకున్న ధోనీ..



భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోనీ రాంచీలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్ వద్దకు వచ్చిన ధోనీ అక్కడ తన అమూల్యమైన ఓటు వేశారు. బ్రౌన్ కలర్ ఫుల్ నెక్ టీషర్ట్‌తో పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన ధోనీని చూసిన స్థానికులు మిస్టర్ కూల్‌తో మాట్లాడేందుకు ఎగబడ్డారు. దీంతో పోలీసుల భద్రత మధ్య ధోనీ పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.కాగా, మే 19న చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో సీఎస్‌కే 27 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. దీంతో సీఎస్‌కే జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. మరోవైపు దేశంలోని 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో శనివారం పోలింగ్ జరుగుతున్నది. ఈ దశలో మొత్తం 889 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగనుంది. దీంతో సామాన్య ప్రజలతోపాటు ప్రముఖులు సైతం పెద్ద ఎత్తున ఓటింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నారు.

PCW తెలుగు దినపత్రిక
ఆదివారం 26 మే 2024



# మెగా అవకాశం

'అమిగోస్' 'నా సామిరంగ' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది కన్నడ భామ ఆషికా రంగనాథ్. తాజాగా ఈ అమ్మడు బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. చిరంజీవి కథానాయకుడిగా వశిష్ట దర్శకత్వంలో రూపొందిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో ఆషికా రంగనాథ్ కీలక పాత్రలో నటించనుంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మూడో సినిమాలోనే మెగా స్టార్‌తో కలిసి తెరను పంచుకోవడం అదృష్టమని ఆమె అభిమానులు భావిస్తున్నారు. 'విశ్వంభర' చిత్రంలో చిరంజీవి సరసన త్రిష కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమాలో ఐదుగురు నాయికలకు చోటుందని వార్తలు వినిపిస్తున్నాయి. చిరంజీవి కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పంచభూతాల నేపథ్యంలో ఆధ్యాత్మిక, ఫాంటసీ అంశాల కలబోతగా విజువల్ ఫీస్ట్‌లా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి కెమెరా: చోటా కె నాయుడు, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాణ సంస్థ: యు.వి.క్రియేషన్స్, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, రచన-దర్శకత్వం: వశిష్ట.

## బెంగళూరు రేవ్ పార్టీ కేసులో టాలీవుడ్ నటి హేమకు నోటీసులు



బెంగళూరు రేవ్ పార్టీ కేసులో టాలీవుడ్ నటి హేమకు పోలీసులు నోటీసులు పంపారు. రేవ్ పార్టీ కేసు విచారణలో భాగంగా కర్ణాటక పోలీసులు హేమకి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ డ్రగ్స్ టెస్ట్‌లో హేమకి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఇక ఈ హేమతో పాటు హేమతో పాటు మొత్తం 86 మందికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు ప్రకటించారు. దీంతో హేమతో పాటు పలువురికి బెంగళూరు పోలీసులు నోటీసులు పంపారు. వీరందరూ ఈ నెల 27న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు. ఇక నోటీసులు అందుకున్న వారిలో హేమతో పాటు కాంతి, సుజాత, రాజశేఖర్, చిరంజీవి, ఆషీరాయ్, రిషి చౌదరి, ప్రసన్న, శివాని, జైశ్వాల్, వరుణ్ చౌదరి తదితరులు ఉన్నారు.

## అసత్య ప్రచారాలు ఆపండి.. హేమకు మద్దతు ప్రకటించిన మంచు విష్ణు..

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో సినీ నటి హేమ పేరు బయటకు రావడం టాలీవుడ్‌లో సంచలనంగా మారింది. బెంగళూరు సీసీబీ పోలీసులు నిర్వహించిన డ్రగ్స్ టెస్టులో పాజిటివ్‌గా రావడంతో విచారణకు రావాలని ఆమెకు నోటీసులు కూడా పంపించారు. ఈ నేపథ్యంలో కరాటే కల్యాణి, సహా పలువురు ఆర్టిస్టులు హేమపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో హేమకు మా అధ్యక్షుడు మంచు విష్ణు మద్దతు పలికారు. హేమపై అసత్య ప్రచారాలు ఆపాలని మంచు విష్ణు సూచించారు. హేమపై నేరం ఇంకా రుజువు కాలేదని తెలిపారు. ఆరోపణలతో హేమ ప్రతిష్టకు భంగం కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలను మా అసోసియేషన్ భరించదని తెలిపారు. ఒకవేళ హేమ మీద ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను పోలీసులు ఇస్తే ఆమెపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అప్పటివరకు నిరాధారమైన వార్తలను పట్టించుకోవద్దని సూచించారు.





# ప్రతి దానికీ ఓ రేటు ఉంటుంది..

### - ఫొటోగ్రాఫర్ల గురించి అసలు విషయం బయట పెట్టిన జాన్వీ కపూర్

ఇండస్ట్రీలో హీరోయిన్స్ ఫోటోలు తీయడానికి ఫోటోగ్రాఫర్స్ ఎగబడుతూ ఉంటారు. ఎక్కువగా బాలీవుడ్‌లో హీరోయిన్స్ ఫోటోలు తీయడానికి ఫోటోగ్రాఫర్స్ పోటీ పడుతుంటారు.సినీ నటులు, హీరోయిన్స్ ఎయిర్‌పోర్ట్‌కి, జిమ్‌కి, పార్టీలకు, షూటింగ్‌లకు, ఈవెంట్‌లకు వెళ్లి ఎక్కడికెళ్లినా తెగ ఫోటోలు దిగుతారు. అయితే విషయం ఏమిటంటే హీరో, హీరోయిన్స్ ఎక్కడికి వెళ్తున్నారో వారికి ఎలా తెలు స్తుంది.? మరి ఫోటోలు తీయడం వల్ల ఏం లాభం.? ఈ విషయంపై బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ ఆసక్తికర కామెంట్స్ చేసింది.'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న జాన్వవి కపూర్, తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. చాలా ప్రత్యేకమైన సందర్భాలు ఉంటే, ఛాయా చిత్రకారులు కారును అనుసరిస్తూ హీరో, హీరోయిన్స్ ను వెతుక్కుంటూ వస్తారు. కానీ ప్రమోషన్ వగైరా ఉంటే డబ్బులు చెల్లించి వారిని పిలవాలి అని తెలిపింది జాన్వీ కపూర్. ఇప్పుడు 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్ జరుగుతోంది. కాబట్టి నా ఫోటోలు క్లిక్ చేయడానికి వారు వచ్చారు. కానీ షూటింగ్ లేనప్పుడు, నేను నా పనిలో బిజీగా ఉన్నప్పుడు వారు నా కారును అనుసరిస్తారు. కష్టపడి నన్ను ఫోటోలు తీస్తారు దీనికి డబ్బులు తీసుకుంటుం టారు. ప్రతి బాలీవుడ్ సెలబ్రిటీకి ఒక రేట్ ఉంటుంది. స్టార్ యాక్టర్స్ అయితే ఒక రేటు. చిన్న వారికీ ఒక రేటు ఉంటుందని తెలిపింది. స్టార్స్ అయితే మీ కారు ను వెంబడిస్తూ మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తారు. పెద్ద స్టార్ కాకపోతే వాళ్లను మీరే పిలవాలి. గతంలో టాలీవుడ్ నటి ప్రియమణి కూడా దీని గురించి మాట్లాడింది. కొన్ని హిందీల్లో కూడా నటించి అక్కడి ఫోటో గ్రాఫర్ల గురించి షాకింగ్ కామెంట్స్ చేసిం ది. సెలబ్రిటీలు ఫోటో గ్రాఫర్లకు ఫోన్ చేసి వారి ఫోటోలను తీయించు కుంటారని తెలిపింది. అయితే ఫోటో గ్రాఫర్లు తమ కోసం ఎదురుచూస్తున్నట్లుగా ఫోటోలు క్లిక్ మనిపిస్తారు' అని తెలిపారు. జాన్వవి కపూర్ కూడా అదే మాట చెప్పింది.

## కేన్స్‌లో రికార్డు సృష్టించిన అనసూయ

**కేన్స్:** 77వ కేన్స్ వేడుకలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. కేన్స్‌లో భారతీయ నటి అనసూయ సేన్‌గుప్తా రికార్డు సృష్టించారు. "అన్ సర్టెయిన్ రిగార్డ్" విభాగంలో అనసూయ ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు గెలిచి తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించారు. "ది షేమ్‌లెస్" చిత్రంలో ఆమె నటకు ఈ అవార్డు వరించింది. రేణుక అనే సెక్స్ వర్కర్ పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఈ చిత్రాన్ని నేపాల్, భారత్ నెల రోజుల పాటు షూటింగ్ చేశారు. కేన్స్ ఉత్సవానికి ఈ ది షేమ్‌లెస్ సినిమా ఎంపిక కావడంతో ప్రపంచ వ్యాప్తంగా వీక్షించారు. అనసూయ స్వస్థలం పశ్చిమ బెంగాల్‌లో ని కోల్‌కతా నివాసం ఉండేవారు. ముంబయిలో ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేశారు. దర్శకుడు బొజనోవ్, అనసూయ ఫేస్‌బుక్ స్నేహితుడు కావడంతో ఆడిషన్ టేప్ పంపమని కబురు పంపాడు. ఆడిషన్ నచ్చడంతో ఆమెకు ది షేమ్‌లెస్ సినిమాలో దర్శకుడు అవకాశం ఇచ్చారు. ఈ సినిమాలో ఆమె సెక్స్ వర్కర్ పాత్రలో నటించారు. ఢిల్లీలోని బ్రోతల్ హౌస్‌లో పోలీసులకు ఆమె పట్టుబడింది. దీంతో ఏం చేయలో తోచక పోలీసులను చంపి ఆమె అక్కడి నుంచి పారిపోయింది. మన రాష్ట్రంలోని సెక్స్ వర్కర్ల కమ్యూనిటీలో ఆశ్రయం తీసుకుంది. అక్కడ 17 ఏళ్ల దేవికతో ప్రేమాయణం కొనసాగిస్తుంది. సమాజంలో ఎదురైన అడ్డంకులను అధిగమించి ఇద్దరు జీవితంలో ఎలా ముందుకు సాగారనేది కథాంశం.





## క్లీవేజ్ షోలతో మత్తెక్కిస్తున్న యాంకర్ విష్ణుప్రియ..

బుల్లితెర యాంకర్‌గా ఎంతో మంచి గుర్తింపు సంపాదించు కున్న వారిలో విష్ణుప్రియ భీమనేని ఒకరు. ఈమె మొదట న్యూస్ జర్నలిస్టుగా తన కెరీర్ ప్రారంభించింది.ఆ తరువాత ఫేమస్ యూట్యూబర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. సుడిగాలి సుధీర్‌తో కలిసి చేసిన 'పోవే పోరా' షోతో ఫుల్ క్రేజ్ సంపాందిచుకుంది. అలాగే పలు కార్యక్రమాలకు యాంకర్ గా వ్యవహరించారు. విష్ణు ప్రియ టీవీ షోలకు మాత్రమే కాకుండా సినిమాలకు సంబంధించిన ఈవెంట్స్ కు కూడా హోస్ట్‌గా వ్యవహరిస్తోంది. అడపాదడపా సినిమాల్లోనూ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటిస్తోంది. చివరిగా ఈమె దయ అనే వెబ్ సిరీస్ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ మధ్య కాలంలో చాలా సార్లు హద్దులు లేకుండా అందాలను ఆరబోస్తుంది విష్ణుప్రియ. అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలను ఈమె షేర్ చేస్తూ ఉంటారు. తాజాగా ఎద అందాల విందు చేస్తున్న కొన్ని ఫోటోలను అభిమానులతో పంచుకుంది.. అవి కాస్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి..

